

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 16 డిసెంబర్ 2025 పేజీలు 8




## 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికలు

### పోలింగ్ సిబ్బందికి రాండమైజేషన్ కార్యక్రమం

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడవ విడత ఎన్నికలు జరగనున్న దేవరకొండ డివిజన్లోని మండలాలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మీ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈనెల 11 , 14 తేదీలలో నల్గొండ, చండూరు, మిర్యాలగూడ డివిజన్లలో రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా ఈనెల 17న దేవరకొండ డివిజన్ పరిధిలోని చందంపేట, చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి, గుండ్లపల్లి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము, పీఏపల్లి మండలాలలోని 2206 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో చేపట్టడం జరిగింది .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, డీఈవో బిక్షపతి, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, తదితరుల ఆధ్వర్యంలో ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కాగా 3 వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 2647 మంది ప్రిసైడింగ్ అధికారులు, 2959 మంది ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఇందుకుగాను మొత్తం 2206 బృందాలు అవసరం కానున్నాయి.ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు, ఎన్ఐసి ప్రతినిధి ప్రేమ్, తదితరులు ఈ ర్యాండమయ్యేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పల్లె ఓటర్ల షాక్

**ఊహించని ఫలితాలు**

**పార్టీ అభ్యర్థుల కన్నా రెబల్ అభ్యర్థులనే గెలిపించిన ఓటర్లు**

**ఎస్ఐగా రాజీనామా చేసి పోటీ చేసిన పులి వెంకటేశ్వర్లు ఓటమి**

**మాజీ ఎమ్మెల్యే చందర్ రావు సొంత గ్రామం అనంతగిరిలో బిఆర్ఎస్ గెలుపు**

**మరో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సొంత గ్రామంలో బీఆర్ఎస్ గెలుపు**

**కోదాడ, మేజర్ న్యూస్:** ఈనెల 14న కోదాడ నియోజకవర్గంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఓటర్ల ఇచ్చిన షాక్ తో ఊహించని ఫలితాలు వచ్చాయి. పార్టీలు ప్రకటించిన అభ్యర్థుల కన్నా రెబల్ అభ్యర్థుల నే గెలిపించారు. మాజీ ఎమ్మెల్యే చందర్రావు సొంత గ్రామమైన అనంతగిరి లో పార్టీ అభ్యర్థి నీ ఓడించిన ఓటర్లు బారాస మద్దతు నిలిచిన అభ్యర్థికి పట్టం కట్టారు. అదేవిధంగా ఎస్ఐ ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామానికి ప్రజాసేవ చేయాలని గుడిబండ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పులి వెంకటేశ్వర్లు స్వల్ప ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీకి చెందిన రెబల్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అదేవిధంగా మరో మాజీ ఎమ్మెల్యే బారాస నియోజకవర్గ ఇన్చార్జి మల్లయ్య యాదవ్ సొంత గ్రామం లో బిఆర్ఎస్ జెండా ఎగిరింది. కాగా ఉత్కంఠ (మిగతా వార్త 2వ పేజీలో)

## కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

### గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కే లేదని మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పొనుగోడు, గడ్డిపల్లి, కుతుబ్‌షాపురం గ్రామాల్లో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొని అనంతరం విలేకరులతో మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని జగదీశ్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ఆ పార్టీ వైఫల్యాలను ప్రజలే ఎండగడుతున్నారని అన్నారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ప్రజల కళ్లముందే కనిపిస్తోందని, కొత్తగా ఏదో చేస్తామన్న మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రజల కడుపు నింపితే, కాంగ్రెస్ నాయకులు తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేక కుట్రలకు పాల్పడుతూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. పలుచోట్ల పోలీసులు అత్యుత్సాహం చూపుతూ అమాయకులను స్టేషన్లకు పిలిపించి ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ గుండాలను మాత్రం దర్జాగా తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చింతలపాలెం, గరిడేపల్లి (మిగతా వార్త 2వ పేజీలో)

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ ఆదేశించారు. 3 వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది కి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సాధారణ పరిశీలకులు రవి నాయక్ నిర్వహించారు.కలెక్టరేట్ లోని విసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సోమవారం ర్యాండమైజేషన్ జరిపించారు. మూడవ విడత ఎన్నికలు జరిగే చింతలపాలెం, గరిడేపల్లి, హుజూర్నగర్, మట్టంపల్లి, మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందికి పోలింగ్ విధులను కేటాయించారు. జిల్లాలో మూడవ విడత లో మొత్తం 146 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లకు, 1333 వార్డ్ సభ్యులకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 22 సర్పంచ్ లు, 157 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడంతో మిగిలిన 124 గ్రామ పంచాయతీల (మిగతా వార్త 2వ పేజీలో)

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు భారీ మెజార్టీతో గెలిపించాలి

**మోటకొండూరు, మేజర్ న్యూస్:** మోటకొండూరు మండలంలో ఈ నెల 17న జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి బాధ్యత తనదేనని ఆయన స్పష్టం చేశారు.సోమవారం మోటకొండూరు మండల కేంద్రంతో పాటు చాడ, గడ్డగోల్ల బావి, వర్టూరు, సికిందర్‌నగర్ గ్రామాల్లో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల కోలాట ప్రదర్శనలు, డప్పు చప్పుళ్ల మధ్య ఘనంగా ర్యాలీలు నిర్వహించి గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలను కలిసి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భూమండ్ల జయమ్మకు, శ్రీనివాస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే ఐలయ్య, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రాన్ని దత్తత తీసుకుని మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులు మంజూరు చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.గత పదేళ్లుగా పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థులను గెలిపించండి



**మోత్కూర్,మేజర్ న్యూస్:** సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న బిజెపి ,మిత్రపక్షాలు బలపర్చిన అభ్యర్థులనే గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య కోరారు. సోమవారం మండలంలోని పాలడుగు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుదే మధుసూదన్ యాదవ్, పనకబండ లో వార్డు సభ్యులు పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని , కేంద్ర నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగు బిజెపి సర్పంచ్ అభ్యర్థి గుదే మధుసూదన్ యాదవ్ , పనక బండ , పాలడుగు వార్డు సభ్యులు గా పోటీ చేసిన అభ్యర్థులు అల్లాడి శివప్రసాద్, కొంపల్లి గణేష్, సునీత, శ్యా మల,నరేష్, కందిగట్ల అజయ్, గణేష్, రాధారపు మల్లేశం, బత్తిని కౌసల్య, పైళ్ళ మహాలక్ష్మి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైళ్ళ సతీష్ కార్యదర్శి బత్తిని సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం, మండల్ నాయకులు మహేందర్, హరికృష్ణ , నవీన్, జినుకల శివ నాగరాజు కార్తిక్ జయరాములు జలంధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే గ్రామాల అభివృద్ధి: డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూర్ణ కైలాస నేత అన్నారు. సోమవారం గుర్రంపోడ్ మండల కేంద్రంలోవిలేకరులతోమాట్లాడుతూగుర్రంపోడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కుప్ప అమరేందర్ గౌడ్ ను అధిక మెజారితో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, రైతు భరోసా, సన్న బియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇతరపార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తే గ్రామాలు అభివృద్ధిలో వెనుకబాటుకు గురవుతాయని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జానా రెడ్డి గారి సారథ్యంలోశరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, కుప్ప రాములు, చనమల జగదీశ్వర్ రెడ్డి, జాలచిన సత్తయ్య, షేక్ సయ్యద్ మియా, పగిళ్ల లాలయ్య, కుప్ప సురేందర్, రేపాక లింగయ్య, మండలి లింగయ్య, మేడి వెంకన్న, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా ఈరపాక సుధాకర్



**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన ఒకటో వార్డు మెంబర్ ఈరపాక సుధాకర్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం గ్రామంలో గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన రేస్ బుచ్చిరెడ్డి వార్డు మెంబర్లు కలిసి సుధాకర్ ను ఉపసర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అంతేకాకుండా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు

## స్వతంత్ర అభ్యర్థి తగుళ్ల అంజయ్య గెలుపు



**హాలియా, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలంలో గెలుపొందిన స్థానాలు అనుముల మండలంలో 23 స్థానాలు కాంగ్రెస్,15 స్థానాలు బిఆర్ఎస్, 5 స్థానాలు స్వతంత్ర అభ్యర్థులు. చింతగూడెం స్వతంత్ర అభ్యర్థిగా తగుళ్ల అంజయ్య గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వ్యాపారవేత్త బైరెడ్డి కోటిరెడ్డి సర్పంచి పోటులో ఉండగానిత్యం ప్రజల బాగోగులు తెలుసుకుంటూ సాయం చేసే అడ్వకేట్ ముప్వ అరుణ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిని తగుళ్ల అంజ య్య ను నిలబెట్టారు. ఇరువురు పోటాపడ్డారు. చివరికి స్వతంత్ర అభ్యర్థి తగుళ్ల అంజయ్య 32 ఓట్లతో గెలుపొందడం జరిగినది. ప్రజలు నా మీద పెటుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చింతగూడెం గ్రామ ప్రజలకు సేవ చేస్తానని స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన చింతగూడెం సర్పంచ్ తగుళ్ల అంజయ్య అన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు



**నేరేడుచర్ల, మేనేజర్ న్యూస్:** మండల పరిధిలో ఈ నెల 17వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 144వ సెక్షన్ అమలు లో ఉన్నందున గ్రా మాలలో నలుగురికి మించి గుంపుగా ఉండరాదని ఎస్ ఐ రవీందర్ నాయక్ తెలిపారు. మండల పరిధిలో 19 గ్రామపంచాయతీలు ఉండగా మూడు ఈ నామస్ కాగా 16 గ్రామ పంచాయతీలు, 151 వార్డులు ఉన్నాయి. ప్రజలందరు చట్టం మీద అవగాహన కలిగి ఉండి ఏకావాలి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్లో పాల్గొన్నారు.

## పల్లెఓటర్ల షాక్

(మొదటి పేజీ తరువాయి)



భరితంగా అందరూ దృష్టి ఉన్న కోదాడ మండలంలోని కాపుగల్లు లో బారాసా అభ్యర్థి గెలుపొందగా, చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎవరిని ప్రకటించినప్పటికీ ఇద్దరు కాంగ్రెస్ కి చెందిన బలమైన వారు పోటీ చేయడంతో రెండోసారి సర్పంచిగా ఒట్టికూటి నాగయ్య గెలుపొందారు. కాగా నడిగూడ మండలం కాగిత రామచంద్రపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అన్ని పార్టీలు, నాయకులు మద్దతు పలికినప్పటికీ ఇండిపెండెంట్ గా పోటీ చేసిన సామాన్య మైన వ్యక్తి తెలుగుదేశం కార్యకర్త సర్పంచ్ గా గెలిచి షాకిచ్చారు. డి అంటే డి అనుకుని అధికార ప్రతిపక్షాలు పల్లె పోరులో మాత్రం స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పార్టీలకు అతీతంగా కొన్నిచోట్ల మద్దతు తెలుపుకోవడం తో ఊహించని ఫలితాలు వచ్చాయి. ఏదేమైనా నియోజకవర్గంలోని 120 గ్రామపంచాయతీలలో 22 మంది కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవం ఆయన విషయం తెలిసిందే ప్రత్యక్షంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అయితే నేమి, రెబల్ అయితే నేమి సుమారు 60 పైగా గ్రామాలలో గెలుపొందారు. 120 గ్రామపంచాయతీలో ఇనాన్ వాసు అయిన వారితో కలుపుకుంటే కాంగ్రెస్ పార్టీ 80 పై గా స్థానాలు గెలుచుకుంది. పార్టీ గుర్తు లేదు కనుక అందరు కాంగ్రెస్ పార్టీ కిందకే వస్తారు. బారాస పార్టీ అభ్యర్థులు 23 గ్రామాల్లో గెలుపొందారు. మోతే మండలంలో 10 గ్రామాలను కైవసం చేసుకోగా, కోదాడ మండలంలో కాపుగల్లు గ్రామాన్ని, నడిగూడెం మండలంలో రెండు, అనంతగిరి మండలంలో ఐదు గ్రామాలు, మునగాల మండలంలో ఐదు గ్రామాలు చిలుకూరు మండలంలో ఒక గ్రామంలో బారాసా అభ్యర్థులు గెలుపొందారు. రెండు మూడు మేజర్ గ్రామ పంచాయతీలను కైవసం చేసుకుంది . సిపిఐ పార్టీ 3 గ్రామాలలో గెలవగా చిలుకూరు మండలంలో నారాయణపురం, జెర్రిపోతుల గూడెం గ్రామాల లలో,అనంతగిరి మండలంలో శాంతినగర్ లో గెలిచి సత్తా చాటింది. సిపిఎం పార్టీ 5 పంచాయతీల్లో గెలవగా చిలుకూరు మండలం లో కొండాపురం, మునగాల మండలం నరసింహుల గూడెం, కొక్కిరేణి, కలకోవ, జగన్నాధపురం గ్రామాలలో గెలుపొందింది. బిజెపి అనంతగిరి గ్రామపంచాయతీ ఎన్నికల్లో రెండు వార్డులలో గెలిచి బోణి కొట్టింది. 13 గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందారు. ఏదేమైనా పల్లె తీర్పు విచిత్రమైన దని పలువురు చర్చించుకుంటున్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు బైండోవర్ కేసులు పెడుతున్నారని తెలిపారు. అక్రమంగా బిఆర్ఎస్ నేతలపై కేసులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విషయంపై ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని, తన పరిధిలోని నాయకులు ఏం చేస్తున్నారో ఒకసారి రివ్యూ చేసుకోవాలని సూచించారు.అన్ని అవరోధాలను ఎదుర్కొంటూ బిఆర్ఎస్ నేతలు సైనికుల్లా పోరాడుతున్నారని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు ఎక్కువకాలం నిలవవని అన్నారు. రేవంత్ రెడ్డి మాయమాటలతో మోసం చేశాడన్న విషయం ప్రజలకు అర్థమైందని, కేసీఆర్‌ను వదులుకున్నామన్న పశ్చాత్తాపం ప్రజల్లో మొదలైందని చెప్పారు. మరో రెండేళ్లలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని,అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ బిఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, రామ్ సైదులు, రాపోలు నవీన్, అనంతు కర్ణాకర్, గుండా లింగయ్య, మామిడి నాగేష్, కారింగుల గురవయ్య, పెదప్రోలు సైదులు, చిత్తలూరు నాగేష్, జాల మల్లయ్య, చింతకాయల నాగయ్య, దాసరి పాపయ్య, పోగుల అచ్చయ్య, పాలెల్లి నాగయ్య తదితర స్థానిక నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచ్, 1176 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 30 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1538 ఓ.పీ.ఓలు 2026 పోలింగ్ కోసం ర్యాండమైజేషన్ జరిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జడ్పీ సి ఈ ఓ వి వి అప్పారావు,డీపీఓ యాదగిరి అధికారులు, పాల్గొన్నారు.

# కార్మిక కర్షక ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

**త్రిపురారం, మేజర్ న్యూస్:** కార్మిక కర్షక ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.అఖిలభారత సిఐటియు మహాసభల సందర్భంగా సోమవారం త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి లో ఉన్న రెడ్డీస్ ఫ్యాక్టరీ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31 నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు విశాఖపట్నంలో సిఐటియు జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 19న దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ఐక్య పోరాటాలు జరగనున్నట్లు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు.ముఖ్యంగా కార్మికుల చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తుందని దానివల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు తమ హక్కుల కోసం సంఘాలు పెట్టుకునే పరిస్థితి లేకుండా పోతుందని చెప్పారు. కార్మికులకు కనీస వేతనాలు అందకుండా పోతాయని వారితో వెట్టి చాకిరి చేయించుకుంటారని విమర్శించారు. కొత్త చట్టాలను బిజెపి రాష్ట్రాలు అమలు చేస్తున్నారని తెలిపారు ఆ చట్టాలను వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం తమ



రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుందని గుర్తు చేశారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.అఖిల భారత సిఐటియు జాతీయ మహాసభలను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులు ఏ శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సత్యనారాయణ, ప్రసాదు, రాములు, నాగేందర్, జనార్దన్ సైదులు సిహెచ్ వెంకటేషులు, రామాంజనేయులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా పాలనను అందించాలి

**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామ ప్రజల సంక్షేమం గ్రామఅభివృద్ధి కోసం అందుబాటులో ఉండి ప్రజా పాలనను అందించాలని మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన మిర్యాలగూడ నియోజకవర్గ పరిది లోని మాడుగులపల్లి గుర్రప్పగూడెం సర్పంచులు ఆరూరినరేష్, పందిరి మారయ్య, లు సోమవారం వార్డు సభ్యులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు గడ్డం వేణుగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులను గడ్డం వేణుగోపాల్ రెడ్డి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల జానకి రెడ్డి,ఎరుకల వెంకన్న గౌడ్,గ్రామ పంచాయతీ నూతన వార్డు సభ్యులు ఉరిబండి సుందర్, మేడం మమత, మాడు



గుల జానకిరాములు,కందులశ్రీను,లొడంగి లింగమ్మ, ఎరుపుల అన్నపూర్ణ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాంపల్లి అంజన్ కుమార్, కట్టా శ్రీధర్ రెడ్డి, తగుల సురేష్, సంపంగి చిన్న బాబు, రాపని నాగరాజు, కట్టా అనూప్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం..



**సంస్థాన్ నారాయణపురం., మేజర్ న్యూస్:** నారాయణపురం మండల కేంద్రంలో వాడ వాడ అభివృద్ధి జరిగిందంటే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అని మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని బైకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో వీధి వీధిన సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనని అన్నారు. కేసీఆర్ హయాంలో వచ్చిన పథకాలను గురించి ఓటర్లకు గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే ప్రశ్నించే గొంతును గెలిపియాలని అన్నారు. ప్రజలు డబ్బుకు మద్యానికి లొంగకుండా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభంను కలిసిన వాకిటి



**వలిగొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి పద్మ అనంతరెడ్డి ఆదివారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అరూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు విజయం దుందుభి మోగించిన సందర్భంగా సోమవారం అరూరు గ్రామం నుండి భారీ ర్యాలీగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసం వరకు చేరుకొని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుక్క ముత్యాలు తో పాటు వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, ఉప సర్పంచ్ గొట్టేటి సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు రేఖ మత్స్యగిరి యాదవ్ కసిరబోయిన మత్స్యగిరి యాదవ్ వేముల అనిల్ పులగూర్ల మత్స్యగిరి కేదారి మనిషా నరేష్ ఎలిమినేటి సురేష్, బాలరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

మోత్కూర్, మేజర్ న్యూస్: రంగారెడ్డి జిల్లా తాండూరులో రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో ఇండియా షూటింగ్ బాల్ పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం పొందిన నల్లగొండ జిల్లా జట్టు ఉత్తరప్రదేశ్ లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెన్నెల,ఉపాధ్యక్షులు మోత్కూరు యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కోచ్ శ్రీలత,కంది గట్ల దాసు,బోనాల మహేష్, కె నవీన్, కృష్ణ కుమార్ అభినందించారు.



## చిలుకూరు మండలంలో విజయం సాధించిన సర్పంచులు వీరే



**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండలంలో 17 గ్రామ పంచాయతీలకు గాను ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, మిగతా 12 గ్రామపంచాయతీలకు రెండో విడత ఆదివారం ఎన్నికలు నిర్వహించిన విషయం విదితయే, ఎన్నికలలో విజయం సాధించిన వివిధ పార్టీల సర్పంచ్ ల స్థానాలు కాంగ్రెస్(7) స్థానాలు, లకు గాను బి ఆర్ ఎస్ (1) స్థానానికి, సిపిఎం (1) స్థానాలకు, సిపిఐ (2) స్థానాలకు,స్వతంత్రులు (1) స్థానాలకు గాను విజయం సాధించారు.

## ఎన్నికల్లో ఓటర్ల విచిత్ర హామీ

### మళ్లీ అడగను అంటేనే డబ్బులు తీసుకుంటా ?




**హుజూర్ నగర్, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో నిలబడే అభ్యర్థి నుంచి గ్రామ అభివృద్ధి కో, తమ వాడల అభివృద్ధి కో, లేక తమ వ్యక్తిగత సమస్యల పరిష్కారానికో హామీలు తీసుకుంటారు. కానీ ప్రస్తుత ఎన్నికల్లో విచిత్రంగా ఇచ్చిన డబ్బులు తిరిగి అడగొద్దన్న హామీలు తీసు కుంటున్న పరిస్థితి.నేటి ప్రజాస్వా మిక రాజకీయాలు విలువల కంటే డబ్బుకే ప్రాధాన్యత పెరిగిపోయిన పరిస్థితు లు విధితమే. ఎన్నికల కోసం ఒకరిని చూసి మరొకరు విచ్చలవిడిగా పోటీపడు తూ డబ్బులుఅప్పులు చేసి మరీఖర్చులు పెడుతున్న పరిస్థితి. ఇక మద్యం, మాం సం షరా మామూలే ఈ పరిస్థితుల్లో నేపథ్యంలో కొన్ని కొన్నిచోట్ల డబ్బులు పంచి గెలుస్తామన్న నమ్మకంతో ఉన్న కొందరు గెలవకపోవడంతో మా డబ్బులు మాకు ఇవ్వండి అంటూ ఓటర్ల దగ్గర నుంచి వసూలు చేసుకుంటున్న పరిస్థితి. తీసుకున్న డబ్బులు ఖర్చయిపోయాయి మా దగ్గర లేవు అని గొడవలు జరిగిన సందర్భాలు లేకపోలేదు. ఈనేపథ్యంలో వచ్చిన ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మరో మారు డబ్బుల ప్రవాహం ఏరులై పారుతుంది.గతంలో అనుభవాల దృష్ట్యా, సోషల్ మీడియా, ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో అభ్యర్థుల అందరి దగ్గర డబ్బు తీసుకునీ ఓట్ల అమ్ముకునేవారు మాపై నమ్మకం ఉంటేనే డబ్బులు ఇవ్వండి మళ్లీ తిరిగి అడిగితే ఇచ్చేది లేదు అంటూ తెగేసి చెప్పి మరి అడుక్కుంటున్న పరిస్థితి. అందరి దగ్గర డబ్బులు తీసుకునే ఓటర్లు ఎవరికి ఓటేస్తారో, అందరికీ న్యాయం చేయాలని సగం సగం ఓట్లేసి ఎవరిని గెలిపిస్తారో ఎవరిని ఓడిస్తారో తెలియని అయోమయ పరిస్థితి.

## బొందుగుల సర్పంచ్ కు ఘన సన్మానం



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలంలోని బొందుగుల గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య, ఉప సర్పంచ్ అబ్దుల్ అబీద్ ను సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సర్పంచ్ ల ఫోరం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి లు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు బొందుగుల గ్రామ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ భాస్కర్, మాజీ ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుర్రం నరసింహులు, మరల్ల నాగరాజు, సిద్ధులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి: ఆర్డీవో కృష్ణారెడ్డి




**మోత్కూర్, మేజర్ న్యూస్:** మూడో విడత ఈనెల 17న జరగనున్న పంచాయతీ ఎన్నికలలో అధికారులు ఏలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డీవో ఎం. కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల రిటర్నింగ్ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి జోనల్ అధికారులు, స్టేజి టు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు ఎన్నికలలో తీసుకోవాల్సిన సూచనలు పాటిస్తూ, పోలింగ్ కేంద్రంలో ఉండాల్సిన పోలింగ్ సామాగ్రి అన్నింటిని చెక్ చేసుకుని పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ రోజున తమకు కేటాయించిన గదులలో ఇతర ఏచిన్నకాగితం ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. పోలింగ్ ముగిసిన తదుపరి నుంచి ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను 45 రోజుల వరకు భద్ర పర్చాలని, ఇటీవల నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తిలో బ్యాలెట్ పేపర్లు బయట పడటంతో 8 మంది అధికారులు సస్పెన్షన్ కు గురయ్యారని, గుర్తుంచుకొని రిటర్నింగ్ అధికారులు అప్రమతంగా ఉండాలని సూచించారు. 5 ఓట్లతో గెలుపు, ఓటములు వచ్చినప్పుడు రీకౌంటింగ్ అభ్యర్థులు కోరే అవకాశం ఉంటుందని, ఇలాంటి సమయంలో అధికారులు తొందరపడవద్దని, అత్యవసరమైతే తనను సంప్రదించాలని కోరారు. 16వ తేదీ ఉదయం 8 గంటల లోపు పంపిణీ, స్వీకరణ కేంద్రం కు అధికారులు హాజరుకావాలని తెలిపారు. అనంతరం పంపిణీ,స్వీకరణ(డిస్ట్రిబ్యూషన్- రిసెప్షన్) కేంద్రమైన వైజే ఫంక్షన్ హాలు ను సందర్శించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలాజీ నాయక్, తహశీల్దారు పి. జ్యోతి,ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆర్ ఐ. సుమన్, వైద్యాధికారి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన సర్పంచులు వీరే..

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**
భూదాన్ పోచంపల్లి మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీలు ఉండగా శివారెడ్డి గూడెం గ్రామ సర్పంచిగా బొక్క మల్లారెడ్డి ఏకగ్రీవమయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికలలో మిగతా 20 గ్రామాలలో గెలుపొందిన సర్పంచులు ఈ క్రింది విధంగా ఉన్నారు. దేశ్ ముఖి సర్పంచ్ దుర్గం జంగయ్య (బిఆర్ఎస్), పిల్లాయిపల్లి సర్పంచ్ పెరమాండ్ల మహాలక్ష్మి దానయ్య (కాంగ్రెస్), జగత్ పల్లి సర్పంచ్ ఇట్టమోని గీత మహేష్ (కాంగ్రెస్),పెద్దగూడెం సర్పంచ్ పకీరు లత నర్సిరెడ్డి (కాంగ్రెస్), జూలూరు సర్పంచ్ కాసుల అంజయ్య (కాంగ్రెస్ ), కప్రాయపల్లి సర్పంచ్ రాగీరు నర్మద సత్యనారాయణ (బిఆర్ఎస్) ,పెద్దరావుల పల్లి సర్పంచ్ మోటే బాలకృష్ణ (కాంగ్రెస్) ,ఇంద్రియాల సర్పంచ్ ధీరావత్ వెంకటేష్‌నాయక్ (బిఆర్ఎస్), రామలింగంపల్లి సర్పంచ్ మండల రేణమ్మ శంకరయ్య (బిఆర్ఎస్) ,గౌస్ కొండ సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్ (కాంగ్రెస్), భీమనపల్లి సర్పంచ్ కర్నాటి వరలక్ష్మి పాండు (బిఆర్ఎస్) ,జలాల్ పురం సర్పంచ్ శాపాక లింగస్వామి (బిఆర్ఎస్), మెహర్ నగర్ సర్పంచ్ సిలివేరు లక్ష్మయ్య (బిఆర్ఎస్), జిబ్లాక్ పల్లి సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ (బిఆర్ఎస్) ,కనుముకుల సర్పంచ్ చుక్క శోభా శంకర్ (కాంగ్రెస్) ,దంతూరు సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్ (కాంగ్రెస్) ,వంకమామిడి సర్పంచ్ మచ్చ శ్రీనివాస్(కాంగ్రెస్),ధర్మారెడ్డిపల్లి సర్పంచ్‌సామ రవీందర్ రెడ్డి (బిఆర్ఎస్), అంతమ్మ గూడెం సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి (కాంగ్రెస్) ,దోతి గూడెం సర్పంచ్ యాట జంగయ్య ముదిరాజ్ (స్వతంత్ర అభ్యర్థి)గెలుపొందారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలుపొందిన సర్పంచులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.



## విజయ దుందుభి మోగించిన సాయి కుమార్



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో కునూరు సాయికుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంపల రామచంద్రారెడ్డి పై 432 ఓట్ల మెజార్టీతో విజయ దుందుభి మోగించారు ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ పూర్తిగాసహకారం అందించినటువంటి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్ కి అలాగే పార్టీ కార్యకర్తలకు గ్రామ ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నా మీద ఎంతో నమ్మకంతో ఎన్నికల్లో ఎన్నుకున్నందుకు గ్రామములో అభివృద్ధి పనులు చేపడతానని ప్రజాసమస్యలు ఒక ప్రజాప్రతినిధిగా పరిష్కరిస్తానని ప్రజలందరితో స్నేహభావంగా మసులుకుంటూ ప్రజాక్షేత్రంలో పని చేస్తానని ఈ సందర్భంగా అన్నారు వీరి వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహిళలు యువత గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలో విజయోత్సవ ర్యాలీగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లి దర్శించుకోవడం జరిగింది తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జనరల్ స్థానంలో దళిత బిడ్డ సర్పంచ్



**త్రిపురారం మేజర్ న్యూస్:** కంపసాగర్ గ్రామపంచాయతీ జనరల్ స్థానంలో ఒక దళిత బిడ్డ మాదిగ కాంగ్రెస్ పార్టీ,ధర్మ సమాజ పార్టీ మద్దతుతో భారీ మెజార్టీతో కొండా రమాదేవి, భాస్కర్ గెలుపొందారు.గ్రామ ప్రజలు సేవా కార్యక్రమానికి మంచితనానికి గ్రామ ప్రజలు ముగ్ధ చూపారు. ఈ విజయం గ్రామ ప్రజలు నా మీద నమ్మకంతో మీకు ఇంకా సేవా కార్యక్రమాలు మీరు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మీకు ఎప్పుడు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మాట్లాడడం జరిగింది.

## బీబీనగర్ ఉప సర్పంచ్‌గా గోలి నరసింహారెడ్డి

**బీబీనగర్,మేజర్,న్యూస్:**
బీబీనగర్ గ్రామ ఉప సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోలి నరసింహారెడ్డి ఎన్నికైనారు. సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గోలి నర్సింహారెడ్డి ఉప సర్పంచ్ గా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన పంచాయతీ ఎన్నికల ప్రచారం

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలో ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల పరిధిలో 11 గ్రామ పంచాయతీలు ఉండగా అంజలిపురం గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాగా మిగతా 10 గ్రామపంచాయతీలలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు సోమవారం చివరి రోజు హోరాహోరీగా ముమ్మరం గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులు ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యం గా చేసు కొని ఆయా గ్రామాల అభివృద్ధికి పలు హామీలను అమలు చేస్తామని గ్రామస్థు లకు తెలియ జేశారు. దూరప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఓటు హక్కు వినియోగించు కునేల ఎన్నికలబరిలో నిలిచిన అభ్యర్థులు వారిని రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.మండలంలో మొత్తం21031ఓటర్లు ఉన్నారు. అంజలిపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం కావడంతో ఆయా గ్రామంలో 562 మందిఓటర్లు, 8 వార్డులు ఉన్నాయి. కాగా ఆ గ్రామం మినహాయించి, మండల పరిధిలో ఉన్న 10 గ్రామపంచాయతీలలో ఎన్ని కల పోలింగ్ జరగనున్నది.

## భరత్ గౌడ్‌కు శివాలయంలో ఘన సన్మానం



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కెట్ పల్లి శివాలయం లో నూతనంగా ఎన్నోకోబడిన నార్కెట్ పల్లి సర్పంచ్ జెరిపోతుల భరత్ కుమార్ గౌడ్,11వ వార్డ్ మెంబెర్ మేడబోయిన మంగ వారికి శివాలయం ఛైర్మెన్ పుల్లెంల శ్రీనివాసగౌడ్ మంగమ్మ దంపతులు,ఆలయ అర్చకులు నిడికొండ భగవాన్ శర్మ,ఆర్యవైశ్య సంగం నాయకులు యదా వెంకన్న తో కలిసి సన్మానం చేసారు.ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు జెరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి, భక్తులు రాజపాక సుజాత, నాని నెట్ శోభా,భారతమ్మ,కురిమిళ్ల రఘు, సైదులు, భక్తులు పాల్గొన్నారు.

## ముక్త అనంతారం ఉప సర్పంచ్ గా గ్యార మనీషా

**బీబీనగర్,మేజర్,న్యూస్:**
మండలంలోని ముక్త అనంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గ్యార మనీషా ఉప సర్పంచ్ ఎన్నికైనారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## నూతనకల్ మండల ఉప సర్పంచులు వీరే..

నూతనకల్,మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లతో పాటు వార్డు సభ్యులలో ఒకరిని ఉపసర్పంచిగా ఎన్నుకోవడం జరుగుతుంది. ఎన్నిక రోజు కొన్ని గ్రామాలలో మాత్రమే ఉప సర్పంచులను ఎన్నుకోగా,ఎన్నిక కాని గ్రామపంచాయతీలకు పై అధికారుల ఆదేశాల మేరకు స్టేజ్ 2 ఆర్వో లచే సోమవారం ఎన్నికలు నిర్వహించారు.దీనితో 17 గ్రామాల గ్రామపంచాయతీలకు ఉపసర్పంచ్ లను ఎన్నుకోవడం జరిగింది.వారి వివరాలు ఇలా ఉన్నాయి.అలుగునూరు గ్రామానికి గోరంట్ల వెంకన్న (8 వార్డ్ సభ్యులు), బిక్కు హేమ్లా తండా నేనావత్ సురేందర్ (3వ వార్డు), బికుమల్ల మద్దెల ధనమ్మ ( 2వ వార్డ్),చిల్పకుంట్ల సామ సురేందర్ రెడ్డి (5వ వార్డు), దిర్శన పల్లి గంటా నాగమణి (6వ వార్డు), కొత్త తండా భూక్య రమేష్ (6వ వార్డు), లింగంపల్లి కారంగుల శేఖర్ (2వ వార్డ్), మాచినపల్లి బొల్ల కొమరయ్య (9వ వార్డు), మిర్యాల వేల్పుల స్వరూప (3వ వార్డు), నూతనకల్ నాగం సరిత (11వ వార్డు) పెదనెమిల వల్లమల్ల నరేష్ (2వ వార్డు), సోమ్లా తండ జ్యోతి రమావత్ (2వ వార్డు), టీక్యా తండా రమావత్ చిన్ని (1వ వార్డు),తాళ్లసింగారం మరికంటి అనసూయ (12వ వార్డు), వెంకేపల్లి పాల్వాయి నాగయ్య (6వ వార్డు),యడవల్లి దిండుగల భూలక్ష్మి (3వ వార్డు), ఎర్రపహాడ్ మంగళపల్లి నారాయణ (12 వ వార్డు) లు ఉప సర్పంచులుగా ఎన్నికైనట్లు మండల అభివృద్ధి అధికారి సునీత తెలిపారు.

## అయ్యప్ప సన్నిధానంలో నిత్య అన్నదానం

**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో రోజురోజుకు భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం చేపడుతున్నారు, ఈ సందర్భంగా భోగా వెంకటేష్ గీతిక దంపతుల వివాహ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మాలాధారులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో బోగారం మాజీ సర్పంచ్ భోగ శంకరయ్య శకుంతల దంపతులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ హుజూర్ నగర్

## విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయని ఓటర్లు స్వేచ్ఛగా ఎవరి ఓటు హక్కును వారు వినియోగించుకోవాలని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు గతంలో ఎన్నికలు నిర్వహించాలంటే గ్రామస్థాయిలో ఓటర్లు బయో ఆందోళనకు గురయ్యారని ఇప్పుడు జరిగిన ఒకటి రెండు విడతల్లో ఓటర్లు తమ ఓటును ప్రశాంత వాతావరణంలో విజయించుకున్నారని ఆయన అన్నారు గ్రామంలో గ్రామ అభివృద్ధికి ప్రజా సమస్యల మీద పట్టు సాధించి నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వారిని మూడో విడత ఎన్నికల్లో ఎంచుకోవాలని మంత్రి ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటునుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని నిర్వీర్యం కాకుండా ప్రజలకు నిరంతరం అందిస్తున్నామన్నారు నేడు జరగబోయే మూడో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు బి ఆర్ ఎస్ హయంలో జరిగిన ఎన్నికలు ఇష్టారాజ్యంగా నిర్వహించుకున్నారని ఆయన అన్నారు పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించే అందుకే దృఢ సంకల్పంతో సన్న బియ్యం ప్రవేశపెట్టి గతంలో ఎన్నడు లేని విధంగా నూతనంగా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు ఎత్తి పోతల పథకాల ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి భూములను సస్యశ్యామలంగా పండించి రైతుకు రెండు కార్లు అధికంగా ధాన్యం దిగుబడి వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు వారికి గిట్టుబాటు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రైతులు అమ్ముకున్న ధాన్యాన్ని కి సంబంధించిన డబ్బులు కూడా వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు భారత దేశ చరిత్రలోనే అధిక సంఖ్యలో ధాన్యం అధికంగా పండించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు సంక్షేమ పథకాలు జరగనున్న మూడు సంవత్సరాలే కాదు మరో ఐదు సంవత్సరాలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఆయన అన్నారు ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ప్రజా సమస్యలు పరిష్కార ధ్యేయంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు హుజూర్ నగర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు 2100 గృహనిర్మానాలు డిగ్రీ కాలేజీ ఐటిఐ వ్యవసాయ కళాశాల ఆర్ అండ్ బి లిఫ్ట్ ఇరిగేషన్ అనేక సంక్షేమ పథకాలు నిర్మాణంలో ఉన్నాయని అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తానని ఆయన అన్నారు కోదాడ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లాలోని ప్రజలు అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని కోరారు పోటీచేసే అభ్యర్థుల గుణగణాలను తెలుసుకొని గ్రామానికి సేవ చేసిన నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయమని దీమ వ్యక్తం చేశారు ముందుగా పట్టణంలో ఉదయం పూట వాకింగ్ చేస్తూ స్థానిక నాయకులతోటి సమస్యల పట్ల అడిగి తెలుసుకున్నారు ఇందిరా సెంటర్లో టి త్రాగుతూ సరదాగా కార్యకర్తలు నాయకులతో ముచ్చటిస్తూ వాకింగ్ చేశారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ గెల్లి రవి జక్కుల మల్లయ్య జక్కుల నరేందర్ యాదవ్ దొంగరి వెంకటేశ్వర్లు బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్ కోతిసంపత్ రెడ్డి కష్టాల దిల్ కోడి ఉపేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి



**నేరడుగొమ్ము, మేజర్ న్యూస్**ఈ నెల 17వ తారీఖున జరగబోయే సర్పంచ్ ఎన్నికలలోనేరడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పంబాల పార్వతమ్మ పాపయ్య గెలుపు కోసంి ప్రచారం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. సర్పంచ్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన 1 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రం లోని బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఏ ఒక్క గ్రామం కూడా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో,ప్రతి పల్లెలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పరిపాలనలో సర్పంచులకు, ఇతర ప్రజా ప్రతినిధులకు ఎలాంటి నిధులు లేక ఎక్కడి అభివృద్ధి అక్కడనే ఆగిపోయాయని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే మీ గ్రామం అభివృద్ధి చేసుకొవొచ్చన్నారు.సర్పంచ్ అభ్యర్థి పంబాల పార్వతమ్మ పాపయ్య కు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బైరెడ్డి కొండల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటయ్య యాదవ్, సీనియర్ నాయకులు కొప్పుల సురేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలం అంజనేయులు,సర్పంచ్ అభ్యర్థి పంబాల పార్వతమ్మ పాపయ్య, నిరంజన్ గౌడ్,రామకృష్ణ గౌడ్,పాష,వార్డు సభ్యులు, నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు



**ఆలేరు, మేజర్ న్యూస్:**మేరా యువ భారత్ యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యంతో,ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో ఆదివారం మరియు సోమవారం రెండు రోజుల పాటు నిర్వహించిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి.ఈ పోటీలలో విజేతలుగా తగ్గ్ ఆఫ్ వార్ లో ప్రథమ: ఫ్రెండ్స్ క్లబ్,ద్వితీయ:జే.ఎం.జే బాలికలు,కబడ్డీ (బాలురు),ప్రథమ:ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు,ద్వితీయ: కొలనుపాక యూత్,షటిల్ బ్యాడ్మింటన్ బాలురు: పి.రాహుల్ తేజ,పి.చంద్రకుమార్,బాలికలు ప్రథమ:జి.వైష్ణవి, ద్వితీయ:వై.అశ్విత 100 మీటర్స్ రన్నింగ్,బాలురు:చందివేశ్వర్, తేజ,బాలికలు ప్రథమ:దీక్షిత, ద్వితీయ:వై.అశ్విత గెలుపొందారు.గెలుపొందిన క్రీడాకారులకు కప్పులు,మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా మందా సోమరాజు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో రాహుల్ తేజ,చంద్రకుమార్,యాట సందీప్,కర్ణాకర్,వాసు,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఇదే నైతిక విజయం

## గెలిచిన వాళ్లలో బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన వాళ్ళే. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడ నియోజకవర్గంలో ఈనెల 14న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ దే నైతిక విజయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల లో మూడు వంతుల మందికి పైగా ఓడిపోయారని, గెలిచిన వాళ్ళు సైతం బి ఆర్ ఎస్ మద్దతుతోనే గెలిచారని అన్నారు.ఎమ్మెల్యే ప్రత్యక్షంగా వీడియో ద్వారా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని ఓటర్లు పట్టించుకోలేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ పై పైప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం గ్రామపంచాయతీ ఎన్నికలని అన్నారు.అధికార పార్టీ అధికారులతో, పోలీసులతో ఎన్ని ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురిచేసినా మొక్కవోణి ధైర్యంతో బరిలో నిలిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థులకు పార్టీ తరఫున అభినందనలు తెలిపారు.కోదాడ నియోజకవర్గంలో అత్యధిక శాతం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రత్యక్షంగా విజయాడంఖా మోగించి కోదాడ గడ్డ బి ఆర్ ఎస్ అడ్డా అని మరోసారి నిరూపించారు అని అన్నారు.అక్రమసంపాదనకు అలవాటు పడిన మండల నాయకుడిపై బి ఆర్ ఎస్ ఓ నిరుపేద సామాన్యుడిని అభ్యర్థిగా బరిలో దింపితే ప్రజలు సామాన్యుడికి పట్టం కడితే ఈ దౌర్భాగ్యపు కాంగ్రెస్ అండదండలతో ఫలితాన్ని నిలిపివేశారు అని, ప్రజాస్వామ్య వాదులు ఈ విషయమై ఆలోచన చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మునగాల మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కోదాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, కర్ల సుందర్ బాబు, ఉపేందర్, మీసాల శోభా రాణి, కందిబండ సత్యనారాయణ, అభిదర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు.. బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుంది



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులు అధైర్య పడవద్దని మూడేళ్ల తర్వాత తిరిగి మనమే అధికారంలోకి వస్తామని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్ల మోతు భాస్కర్ రావు అన్నారు.రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో మిర్యాలగూడ నియో జకవర్గ పరిధిలోని వేములపల్లి మాడుగులపల్లి మండలాల పరిధిలో బిఆర్ఎస్ ,పార్టీ మద్దతుతో గెలుపొందిన గ్రామపంచాయతీ సర్పంచులు సోమవారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులుగా గెలుపొందిన గెలుపొందిన వారందరికి శుభాకాంక్షలుతెలిపి శాలువాలతో కప్పి పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లోసన్మానగ్రహీతలు మాడుగులపల్లి, వేములపల్లిమండలాలకు చెందిన బిఆర్ఎస్ సర్పంచు లు తోపుచర్ల-నన్నెబోయిన పార్వతమ్మ రమేష్ (చంటి), సీత్యాతండా- రాయారపు ఉమారాణి వెంకన్న, కుక్కడ0- ఊర ప్రసన్న రాబర్ట్, గంధ్రవాని గూడెం- బొబ్బిలికావ్యశ్రీనివాస్ యా దవ్, చిరుమర్తి- కూరెళ్ళ నాగమణి వెంకటాచారి, వేములపల్లి-పుట్టలసందీప్,రావులపెంట-సందరబోయిన చంద్రయ్య, శెట్టిపాలెం- పెద్దపంగ సైదులు తోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ,చిర్ర మల్లయ్య యాదవ్,పాలుట్ల బాబయ్య, అలుగుబెల్లి గోవింద్ రెడ్డి, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, గోపాల్ రావు, నక్క నాగరాజు, రేగురి రాము,కర్ర శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని గెలిపించండి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలంఎల్బీ నగర్ గ్రామంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో ఇప్పటివరకు సిసి రోడ్లు సీఎం రిలీఫ్ పండ్లు మన గ్రామానికి ప్రతి ఊరుకు లింకు రోడ్లు గ్రామంలో నీటి సౌకర్యంకై బోర్లు డ్రైనేజీలు అతి తక్కువ సమయంలో ఎక్కువ నిధులు తెచ్చుకొని గ్రామాభివృద్ధికి నాకు సహకరించిన పెద్దలందరి మద్దతుతో సహాయ సహకారాలతో పోటీలో ముందుకెళ్తున్నామని సర్పంచ్ అభ్యర్థి ఓరుగంటి చిరంజీవి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను దీవించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నన్ను గెలిపిస్తే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మండలంలో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఉన్నత ఆశయంతో ప్రజల ముందుకు వెళ్తానన్నారు.

# కొండమల్లేపల్లిలో ముగిసిన ఎన్నికల ప్రచారం

## చివరి రోజు వరకు హోరాహోరీ ప్రచారం



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ :**స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండ డివిజన్ థర్డ్ ఫేస్ ఎన్నికలుజరుగుతుండడంతో కొండమల్లేపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం చివరి రోజు సోమవారం సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు హోరాహోరి ప్రచారం చేసినారు. ర్యాలీలు తీసినారు. దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలంలో 27 గ్రామపంచాయతీలో గాను ఏడు ఎకగ్రీవం కాగా 20 గ్రామపంచాయతీలో ప్రచారం ముగిసి మిగిలిన పోలింగ్ మేనేజ్మెంట్ కోసం ప్రతి అభ్యర్థి టీం వర్క్ మొదలెట్టారు. ప్రతి గడపకు తాయిలాలు అందేలా ఏర్పాలుచేశారు. కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసే నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి ప్రచార జోరు కొనసాగించారు. తనకు కేటాయించిన టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చెనగోని శివ గౌడ్ తానే మీ తక్కువ కాదు అన్నట్లుగా ప్రజల మధ్యలనే ఉంటా అంటూ మీరందరూ నాపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా గెలిపించాలని తణుకు కేటాయించిన బాల్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇక రెబల్ అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తామేమి తక్కువ కాదు అన్నట్లుగా గెలవకపోయినా గెలిచే అభ్యర్థులను తారుమారు చేసే శక్తులు తామే అన్నట్లు ప్రచారాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు కోట్ల జగదీష్ పటేల్ కొండమల్లేపల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహించి తనకు కేటాయించిన పర్సు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు. మరో రెబల్ అభ్యర్థి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.మరో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు డ్యూటీ లో ఉండి మాకు కేటాయించిన గుర్తులపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. చివరికి ఎవరెన్ని చేసినా పోల్ మేనేజ్మెంట్ కీలకం కానుంది.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**కోదాడ,మేజర్ న్యూస్ః** పర్యా వరణ శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్మీ ఆఫ్ క్రైస్ట్ కోదాడ సంస్థ వారి సారథ్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు పంపిణీ చేశారు. సంస్థ వ్యవసాపకులు డైరెక్టర్స్ బచ్చలకూరి స్టీఫెన్ పాల్, శైలు పాల్ పాల్గొని మాట్లాడుతూ పేద విద్యార్థుల సహాయార్థం విద్యాభివృద్ధి కోసం తమ సంస్థ ఆధ్వర్యంలో సహాయం అందించినట్లు తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదువుకొని, భవిష్యత్తులో పది మందికి సహాయపడేటట్లు లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వీర బ్రహ్మచారి, ఎస్ కె. కాజా మియా, కరుణ, చిన్నప్ప, బడుగుల సైదులు, సునీల్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచిగా గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**సర్పంచిగా తనకు అవకాశం ఇస్తే గ్రామంలో అవినీతి రహిత పాలన అందిస్తానని, ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని గుండ్లబావి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్, బీజేపీ పార్టీ బలపరిచిన నందగిరి వెంకటేష్ గౌడ్ అన్నారు.పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గ్రామంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల కంచుకోటకు బీటలు

### 40 ఏళ్ల రాజకీయ చరిత్రకు స్వస్తి...!

### కాంగ్రెస్‌కు పట్టం కట్టిన వెలమకన్నె గ్రామం ప్రజలు

### సర్పంచ్‌గా విజయం సాధించిన రావుల స్వప్న రమేష్



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు నియోజకవర్గం ఘటుప్పల్ మండలం వెలమకన్నె గ్రామం కురువృద్ధ రాజకీయాలకు పేరెన్నిక కలది.అలాంటి కురు వృద్ధ రాజకీయ నాయకులను గ్రామ పంచాయతీ ఎన్నికలో మట్టికరిపించారు గ్రామ ప్రజలు.గ్రామానికి చెందిన యువ నేత రావుల స్వప్న రమేష్ కు సర్పంచ్ గా అత్యధిక మెజారిటీతో పట్టం కట్టారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామం బీసీ మహిళ కు రిజర్వ్ కావడంతో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడికి అవకాశం వచ్చింది. ఈ నెల 11 న జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ గా వెలమకన్నె గ్రామ ప్రజలు ఎన్నడు లేని విధంగా 457 ఓట్ల అత్యధిక మెజార్టీతో పట్టం కట్టారు.బిఆర్ఎస్, సిపిఎం బలమైన నాయకుల చేసిన పోరాట పటిమకు చరమ గీతం పాడారు గ్రామ ప్రజలు. గత 6 సంవత్సరాలుగా సేవే పరమావధిగా గ్రామ ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేసిన యువకుడిగా రావుల రమేష్ ప్రజల మనసులు గెలుచుకున్నారు. రాజకీయాలకంటే సేవే ముఖ్యమనే భావనతో సాగిన ఆయన ప్రయాణానికి గ్రామ ప్రజలు నిజమైన బహుమతిగా విజయం ముద్ర వేశారు.మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ప్రజల కోసం పనిచేయాలన్న తపన, నిరంతర గ్రామసేవ, యువతతో అనుసంధానం, అభివృద్ధిపై స్పష్టమైన దృక్పథమే ఈ ఘన విజయానికి కారణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల చరిత్రలోనే అతిపెద్ద మెజారిటీతో విజయం సాధించడం విశేషంగా నిలిచిందనీ పలువురు రాజకీయ నాయకులు అంటున్నారు.ఈ తీర్పుతో వెలమకన్నె గ్రామంలో యువ నాయకత్వ యుగం ప్రారంభమైందని, అభివృద్ధి పాలనకు ప్రజలు అండగా నిలిచారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కాటంరాజు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



**మునుగోడు,మేజర్ న్యూస్:** చెన్నగొని కాటంరాజు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటనీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన చెన్నగొని కాటంరాజు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి మనస్థాపంతో గుండెపోటు గురై ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం కాటన్ రాజు మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.50,000 ఆర్థిక సహాయంను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాటమరాజు పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డాడు అని గుర్తుకు చేశాడు. అతని మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం, మండల నాయకులు మాదనబోయిన పరమేష్,పలివెల సర్పంచ్ గజ్జల బాలరాజు,నంది పాటి వెంకన్న,పూల వెంకన్న మండల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షున్ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ఇటీవల నూతన ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్యను సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో టిపిసిసి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు, మూడో వార్డు బూత్ ఇంచార్జ్ గంజి శివలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో డిసిసి అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని. నరసయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఒక దళిత నేతను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమించడం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమించడం పట్ల హర్షంవ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులురామ్మూర్తి పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సీ కాలనీ వాసులు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన చెనగొని కాటమరాజు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ గా బరిలో నిలిచి ఓటమి చెందారు.ఓటమిని తట్టుకోలేక మనస్థాపంతో ఆదివారం గుండె పోటుకు గురై మరణించారు. విషయం తెలుసు కున్న గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వానంలు సోమవారం చందాలు వేసి అన్ని ఒక్క దగ్గర పోగు చేయగా రూ. 1,36,000 రూపాయలు జమ అయినాయి. అట్టి డబ్బులను కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. కాటంరాజు మంచితనానికి గ్రామ ప్రజలు ముందుకు చందాలు వసూలుచేసి అందజేయడం పట్ల కిష్టాపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సేవలకే పట్టం కట్టిన ఊకొండి గ్రామ ప్రజలు

**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం ఊకోండి గ్రామ ప్రజలు సేవలకు పట్టం కట్టారు.దీంతో గ్రామ రాజకీయాల్లో ప్రజల తీర్పు మరోసారి స్పష్టమైంది.మొన్నటి వరకు ఊకోండి ఎంపీటీసీగా ప్రజాసేవ చేశారు.గ్రామ సర్పంచ్ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ అయింది.దీంతో మళ్ళీ గ్రామానికి సేవ చేసే అవకాశం వచ్చినందున గ్రామస్థుల కోరిక మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పొలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ బరిలో నిలిచారు. ఎంపి టిసి గా సేవలు అందించిన వారి అనుభవానికి గుర్తింపుగా, ఈ నెల 11 న నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్‌గా పొలగోని విజయలక్ష్మి సైదులుగౌడ్‌ను గ్రామస్తులు ఘన విజయంతో ఎన్నుకున్నారు. సేవలకే పట్టం కట్టిన గ్రామ ప్రజలు, పని చేసే నాయకత్వానికే తమ మద్దతు ఉందని చాటిచెప్పారు. ఎన్నికల ప్రచారంలో గ్రామ సమస్యలపై లోతైన అవగాహన, నిరంతర ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై స్పష్టమైన హామీలతో విజయలక్ష్మి సైదులు గౌడ్ ప్రజల మనసులు గెలుచుకున్నారు. ముఖ్యంగా మహిళలు, యువత పెద్ద సంఖ్యలో మద్దతు పలికారు.దీంతో సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తన సమీప ప్రత్యర్థి పై 95 ఓట్ల తేడాతో గెలుపొందారు.గురువారం ఫలితాలు వెలువడగానే ఊకొండి గ్రామంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. కార్యకర్తలు, అభిమానులు స్వీట్లు పంచుకుంటూ,జై



బిఆర్ఎస్ అంటూ నినాదాలతో విజయాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ, ఇది నా వ్యక్తిగత విజయం కాదన్నారు. ఊ కోండి గ్రామ ప్రజల విజయం అన్నారు. అందరి సహకారంతో గ్రామాభి వృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ విజయం ఊకొండి గ్రామంలోమేముచేస్తున్న నాయకత్వానికి ప్రజలు ఇచ్చినతీర్పు అని పేర్కొన్నారు.

## యాదాద్రీశునికి ఏకాదశి లక్ష పుష్పార్చన



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహులకు లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయంలోని ముఖమండపంలో నయన మనోహరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులకు వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామాలతో లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా చేపట్టారు. పాంచ రాత్ర ఆగమ శాస్త్రోక్తంగా లక్ష్మీ నరసింహుడికి వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు.లక్ష పుష్పార్చన విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు తెలియజేసారు.లక్ష పుష్పార్చనలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం ప్రతి సమస్యకై కృషి చేస్తా



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే గ్రామంలోని ప్రజల సమస్యల పరిష్కరిస్తానని కాట్రేవు గ్రామ సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బిజెపి అభ్యర్థి బోయ మహేంద్రమణి-శరత్ కుమార్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో సోమవారం గ్రామంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి సమస్య కోసం కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఆడపిల్లలు మహిళల ఆత్మ రక్షణ కోసం నిఘా నేత్రాలుఏర్పాటు చేస్తానన్నారు. డ్రైనేజ్‌సమస్యను పరిష్కారం చేస్తానన్నారు. మంచినీటి సౌకర్యం సిసి రోడ్ల నిర్మాణం వీధి దీపాలు ప్రభుత్వ పాఠశాల కూడా నిర్మాణం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు. కాట్రేవు నుండి గొల్ల గూడెం వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలోపలువురు నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పుష్పాల ప్రదర్శన



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని త్రినిటీ పాఠశాలలో శిశు తరగతుల విద్యార్థులకు 68 వివిధ రకాల పుష్పాలను ప్రదర్శించి వాటి విలువలను, ప్రాధాన్యతను పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుష్పాలు ఔషధాలుగా, అలంకరణకు, సువాసనకు సౌందర్య సాధనాలకు ఉపయోగపడతాయని అన్నారు. పువ్వులతో మాటలతో చెప్పలేని భావాలను వ్యక్తపరచవచ్చని తెలిపారు. కుంకుమపువ్వు ఒక ఔషధంగా అలంకరణకు మానసిక ప్రశాంతతకు సేవిస్తారని తెలిపారు. దేశాధికార పుష్పంగా సరస్వతి మాత నివాసం తామరపువ్వు అని తెలిపారు. రకరకాల పుష్పాలతో అలంకరించి విద్యార్థులకు పుష్పాలు వాటి విశిష్టతపై సవివరంగా వివరించారు. కార్యక్రమంలో సమన్వయకర్తలు లోవ కుమారి, స్వరూప,భార్గవి,సుమలత, అరుణ,పూజ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు గ్రామాల్లోని ఓటర్లంతా పునర్ ఆకర్షితులవుతున్నారు అని ,కేసీఆర్ హయాంకే మళ్ళీ జై కొట్టేందుకు ఓటర్లు సిద్ధమయ్యారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంసణాల. ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నక్కనమోని .పరమేష్ యాదవ్ మద్దతుగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో చైతన్యం కల్పించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆంఎ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గోడకొండ్ల గ్రామంలో మల్లోజు. జగన్, పాలెం తండా కొర్ర. రమేష్, ప్రశాంత్ పురి తండా కేతావత్. కిషన్, కురుమ పెల్లి బి.బాలకృష్ణ , వింజమూరు విజయ ప్రసాద్, పోలేపల్లి రాంనగర్ సుమలత రాజు , చాకలి శేరిపెల్లి మాచర్ల. శ్రీశైలం, రోటిగడ్డ తండా నేనావత్. రాజు పాల్గొన్నారు.

## ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలో స్వతంత్ర అభ్యర్థి అన్నపురెడ్డి నర్సింహ్మ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను ఆదరించండి మీకు అండగా ఉంటానని వాగ్దానం చేశారు.గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే మీలో ఒకడిగా ఉంటూ ఊరు సమస్యలను పరిష్కరిస్తారని గ్రామ ప్రజలను కోరారు.గ్రామ అభివృద్దే నా ధ్యేయం అని అన్నారు.గ్రామ ప్రజలందరూ ప్రతి ఒక్కరు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌గా పాలకుర్తి పవన్



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం గుండెపూరి గ్రామపంచాయితి కార్యాలయం లో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులతో అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గ్రామ సర్పంచ్ కొమ్ము సోమయ్య,6గురు వార్డ్ సభ్యుల కలిసి ఉప సర్పంచ్ గా పాలకుర్తి పవన్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి లాజర్ , ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు , మాస్టర్ ట్రైనర్ కె. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డు అభ్యర్థి గడపగడపకు ప్రచారం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** గోడకొండ్ల గ్రామానికి చెందిన కొమ్మురాజు .సైదులు సిపిఐ ,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా 8వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్నారు. సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కొండూరు పవన్ కుమార్ ,సర్పంచ్ అభ్యర్థి అంగిరేకుల.గోవర్ధన్ దగ్గరుండి ఈయన గెలుపు గురించి కృషి చేస్తున్నారు. మాజీ ఎంపిటిసి పాషా భాయ్ ఉన్నారు.

## రేషన్ నిర్వహణ చేత కాక పోతే రాజీనామా చేయండి



**మునుగోడు,మేజర్ న్యూస్:** రేషన్ నిర్వహణ చేత కాక పోతే రాజీనామా చేయండి అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ డీలర్లను హెచ్చరించారు. సోమవారం ఆయన మునుగోడు,ఊకొండిలో రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌక దుకాణాల నిర్వహణలో ఆలసత్వం, నిర్లక్ష్యం పనికి రావని స్పష్టం చేశారు. కొందరు డీలర్లు బాధ్యతారాహిత్యంతో ఉండటం వల్ల ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రేషన్ నిర్వహణ చేత కాక పోతే డీలర్ షిప్ కు రాజీనామా చేయడం ఉత్తమం అని సూచించారు.

# అన్ని వర్గాలకు అండగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**బీబీనగర్,మేజర్,న్యూస్:** గ్రామంలోని అన్ని వర్గాల కు అండగా ఉంటూ గ్రామ అభివృద్ధికి నిత్యం పాటుపడాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతన సర్పంచ్ వార్డు సభ్యులకు సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే నివాసంలో నూతన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి ఐక్యంగా పనిచేయాలని,గ్రామంలో సమస్యలు వస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని ఆయన అన్నారు.ప్రజా పాలనలో అమలు అయ్యే ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందే విధంగా కృషి చేయాలని వారు సూచించారు.గ్రామ రూపురేఖలు మార్చాలంటే ప్రజా భాగస్వామ్యంతో పారదర్శకమైన పాలన, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే ప్రజల నుండి మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,నాయకులు నెల్లుట్ల చంద్రవాస్,సోమ గోపాల్, ఎండి మోయిన్, కాసుల రఘునందన్ గౌడ్, తుమ్మల నరసింహారెడ్డి సోమ ముత్యాలు, నెల్లుట్ల సుధాకర్,పేరబోయిన బసవరాజ్ యాదవ్,రాళ్ల బండి వెంకటేష్ గౌడ్, ఉప్పలాంచి శ్రీకాంత్, పంజాల సదానంద్ గౌడ్, ఎండి మస్తాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మేటిచందాపురం గ్రామ పంచాయతీపై డిపిఓకు ఫిర్యాదు..!



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మండలంలోని మేటిచందాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్య జిల్లా పంచాయతీ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎన్నికలవేళ కౌంటింగ్ సమయంలో పలు అనుమానాలు ఉన్నాయని దీనిపై జిల్లా అధికారులు స్పందించాలని లేఖలో పేర్కొన్నారు. ఆయనతోపాటు అనంతల వెంకటేష్ గౌడ్, చిలువేరు జంగయ్య, ఏరుకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా గెలిచి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తా



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రోటిగడ్డ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇస్లావత్ ఫుల్ సింగ్ నాయక్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. సోమవారం గడప గడప కు తిరిగి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. మాయమాటలు చెప్పి మోసంచేసే వారికి ఓటువేయొద్దని ఆయన కోరారు.గతంలో గ్రామానికి సిసి రోడ్డు, వైకుంఠధామం, గ్రామానికి పలు అభివృద్ధి పనులు చేయించానని ఆయన అన్నారు. అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నిస్వార్థంగా సేవ చేసారని తెలిపారు. సర్పంచ్‌గా గెలిచి రేవంత్‌రెడ్డికి కానుకగా ఇస్తానన్నారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధికమెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్యే ని కలిసిన నాయకులు



**బీబీనగర్,మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెల్లుట్ల శ్రీశైలం భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నెల్లుట్ల చంద్రవాస్,నాయకులు నెల్లుట్ల సుధాకర్,పేర బోయిన బసవరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల మద్దతుతో అఖండ విజయం సాధిస్తా

### సర్పంచ్ అభ్యర్థి పడకంటి. సుమలత రాజు గౌడ్



**చింతపల్లి, మేజర్ న్యూస్:** పోలేపల్లి రాంనగర్ లో సోమవారం సర్పంచ్ అభ్యర్థి పథకంటి. సుమలత రాజు గౌడ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యుల సోమవారం ఎన్నికల ప్రచారంలో దూసుకు పోయారు. ఈ సందర్భంగా పోలేపల్లి రాంనగర్ వార్డులలో వార్డు అభ్యర్థులకు మద్దతుగా సర్పంచ్ అభ్యర్థి పడకంటి. సుమలత రాజు గౌడ్ ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో నడవాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పదిమంది వార్డు సభ్యులు , కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు సన్మానం



త్రిపురారం గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన బైరం లక్ష్మి కృష్ణని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో బిఆంఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామోజీ వెంకటాచారి,మండలసీనియర్ నాయకులు దస్తగిరి, అనుముల శ్రీనివాస్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా మేకల వెంకట్ ఘన విజయం



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం దుగ్గెపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందినటువంటి మేకల వెంకట్ ఒక్క రూపాయి పంచకుంట ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్ర అభ్యర్థి గా గెలుపొందాడు. దుగ్గేపల్లి గ్రామ ప్రజలకు ప్రతి ఒక్క ఓటరుకి పాదాభివందనాలు నా మీద నమ్మకం తో అదే నమ్మకంతో మీకు పనిచేశానని మేకల వెంకట్ తెలిపారు.

## రూ.50 వేలు ఆర్థిక సహాయం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండలంలోని కిస్టాపురం గ్రామానికి చెందిన చెన్నగోని కాటంరాజు గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.ఓటమిని తట్టుకోలేక మనస్థాపంతో ఆయన ఆదివారం గుండె పోటుకు గురై మరణించారు.విషయం తెలుసుకున్న ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ సోమవారం చెన్నగోని కాటంరాజు గౌడ్ మృత దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతుగా రు 50,000/-లి రూపాయలు అర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నూతన సర్పంచ్ చీమల రాజు యాదవ్, మాజీ ఉప్పసర్పంచ్ ఆకుల అనిల్,ఆవుల శ్రీనివాస్ యాదవ్ , బొజ్జ శ్రీనివాస్ ఆకుల లింగస్వామి, బాకీ శ్రీక్రాంత్, అంతటి అంజయ్య గౌడ్, రేవిల్లె నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ




**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** చౌటుప్పల్ మండల పరిధిలోని ధర్మోజీగూడెం, దామెర, చింతలగూడెం గ్రామాలల్లో ప్రభుత్వ బడులల్లో విద్యార్థులకు దివిస్ లాబోరేటరిస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డాక్టర్ జయంత్ పర్యవేక్షణలో వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి, సునీత, విజయ వైద్యసిబ్బంది, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయికృష్ణ, జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎలక్ట్రిషియన్ భార్య సర్పంచ్



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం పోతినేనిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గ్రామపంచాయతీ కార్మికుడు భార్య విజయం సాధించారు. సైదులు గ్రామపంచాయతీ లో ఎలక్ట్రిషన్ గా, ట్రాక్టర్ చోదకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈసారి సర్పంచ్ స్థానం జనరల్ మహిళలకు రిజర్వు కావడంతో ఆయన భార్య ప్రజ్ఞాపురం ఉమా బిఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో దిగారు. సమీప ప్రత్యర్థి పై 132 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

# ఇక బీఆర్ఎస్ కనుమరుగైనట్లే : పటేల్

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ విజయభేరి మోగించిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగైనట్లేనని తెలంగాణ పర్యాటక అభివృద్ధిసంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మహిళలు ఉచిత బస్, సబ్సిడీపై వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక పథకాలు కాంగ్రెస్ గెలుపుకు సహకరించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ద్వారా పలు దేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు ఆకర్షించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. మరో పదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని,ప్రజలు కాంగ్రెస్ అభివృద్ధి పాలనకు బ్రహ్మరథం పాడుతున్నారన్నారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆత్మకూర్(ఎస్) మండలం బోట్యా తండా కాంగ్రెస్ అభ్యర్థి భూక్య అరుణ మల్సూర్ ఆయనను మర్యాద పూర్వకంగా కలవడంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో నాయకులు గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, జ్యోతి కర్ణాకర్ , ఫరూక్, బైరబోయిన శ్రీనివాస్, నేరేళ్ల మధు, వెంకటయ్య, జాని, మంగ్త నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం ఉన్న నాయకుల్ని గెలిపించుకోవాలి:ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**సంస్థాన్ నారాయణపురం. మేజర్ న్యూస్:** మానవత్వం ఉన్న నాయకురాలు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని గెలిపించుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రచార ర్యాలీని ప్రాచీన శివాలయం నుండి స్థానిక చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ ప్రచార ర్యాలీకి ఆయన విచ్చేసి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి ఆరోపణలు ఎత్తిచూపుతో వారు మళ్ళీ స్థానిక ఎన్నికల బరిలో ప్రజలను మభ్యపెడుతూ వస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మనం అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధికి ప్రభుత్వము నుండి పూర్తి సహకారం లభిస్తుందని ప్రజలకు విన్నవించారు. ఉప్పల విజయలక్ష్మిని గెలిపిస్తే ఈ మూడు సంవత్సరాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తు పై ఓటు వేసి ఉప్పల విజయలక్ష్మి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పోలీస్ వారి కవాతు

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, అర్థవంతంగా జరిగేలా పోలీసు విభాగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలతో మాట్లాడి శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు.రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో బూరగడ్డ, లింగగిరి మరియు శ్రీనివాసపురం గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్, కవాతు చేపట్టబడింది. సీఐ ఇన్స్పెక్టర్ %+% చరమంద రాజు, %ూ× దీ%.మోహన్ బాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది సహా పలువురు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో మోటార్ రహితంగా నడిచి కవాతు నిర్వహిస్తూ, ఎలాంటి అపశృతి చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామనే సందేశం ప్రజలకు ఇచ్చారు.ఎన్నికల సమయంలో చట్టం చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని, మద్యం, డబ్బు పంపిణీ, బెదిరింపుల వంటి అక్రమ చర్యలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు గ్రామస్తులను కోరారు.ప్రజలు, పార్టీ నాయకులు, అభ్యర్థులు ఎన్నికల నియమాలను గౌరవించి శాంతి, సఖ్యతతో పోలింగ్‌లో పాల్గొనాలని అధికారులు సూచించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడం, పోలీసులు ప్రజలతో కలిసి ఉన్నారనే నమ్మకాన్ని కల్పించడం లక్ష్యంగా ఉందని వారు తెలిపారు.



# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:** గుర్రంపోడు: గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత గా సహకరిం చాలని గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మధు కోరారు. ఎన్నికల నిబంధనలు ఎవరైనా అతి క్రమిస్తే చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఓట ర్లను డబ్బు మ ద్యం ప్రలోభాలకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్ల ను భయభ్రాంతులకు గురి చేస్తే అభ్యర్థులపై చర్యలు తీసు కుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బంది పట్ల అమర్యాదగా దురుసుగా ప్రవర్తిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవలసి ఉంటుందని హెచ్చరించారు .



## వెల్వేర్తి గ్రామ సర్పంచ్ గా గెలిచిన చెముడాల అనిత

**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెల్వేర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా చెముడాల అనిత నర్సింగ్ యాదవ్ నా గెలుపు కోసం కృషిచేసిన గ్రామ ప్రజలకు పార్టీ నాయ కులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజ లే నాకు ముఖ్యమని గ్రామ అభివృద్ధి కోసమే సర్పంచ్ పదవికి పోటీ చేశానని ఏదో ఆశించి చేయలేదని గ్రామానికి సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు రావడం జరిగిందని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్ధంగా సేవ చేస్తానని అన్నారు అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.



## పులిగిల్ల గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన పల్లెర్ల అనూష

**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన పల్లెర్ల అనూష మల్లేష్ నా విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న స్థానిక ఎమ్మెల్యే కుం భం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని అంతేకాకుండా గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్ధంగా సేవ చేస్తానని తెలిపారు.



## పైల్వాన్ పురం గ్రామ సర్పంచ్ గా బద్దం కరుణ

వలిగొండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామకాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గెలుపొందిన బద్దం కరుణ శ్రీ పవన్ కుమార్ రెడ్డి నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు కాం గ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభి వృద్ధి నా ప్రధాన లక్ష్యమని గ్రామానికి సేవ చేయడానికి ముందుకు వచ్చామని పదవి కోసం కాదని గతంలో మా కుటుంబం నుండి రాజకీయంగా పదవులను చేసి గ్రామాన్ని అభివృద్ధి చేశామని మరొక్కసారి గ్రామానికి సేవ చేయాలని సంకల్పంతో వచ్చామని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్ధంగా సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు గ్రామ ప్రజల కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని అంతే కాకుండా స్థానికఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.



## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టి యువకుడు మృతి

**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఆగిఉన్న లారీని ఢీ కొట్టి యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జాతీయ రహదారిపై రాయినిగూడెం శివారులో సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయినిగూడెం గ్రామానికి చెందిన సయ్యద్ హుస్సేన్ అలియాస్ సైదులు(35) మెకానిక్ సూర్యాపేట నుంచి రాయినిగూడెం వెళుతుండగా రహదారి పక్కనే నిలిచి ఉన్న లారీని వెనకనుంచి ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సయ్యద్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

